# బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్

BSNLEU

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్ బ్రాంచ్

## 4 మే 2009న ఒక గంట వాకౌట్‌ను విజయవంతం చేయండి!

ఏకపక్షంగా, గుర్తింపు యూనియన్‌తో చర్చించకుండా, ఉద్యోగుల డిమాండ్‌ని దృష్టిలో ఉంచుకోకుండా మేనేజ్‌మెంటు అతి తక్కువ మొత్తాన్ని ఇంటిరిమ్ అడ్వాన్సుగా ప్రకటించడాన్ని నిరసిస్తూ బిఎస్ఎన్ఎల్‌లోని రెండు లక్షలకు పైగా ఉద్యోగులు 4 మే 2009న డ్యూటీ నుండి ఒక గంట వాకౌట్ చేస్తారు.

బిఎస్ఎన్ఎల్‌లో వేతన సవరణ 1.1.2007 నుండి జరగవలసి వుంది. డిఓటి ఉద్యోగులుగానే ఉంటూ బిఎస్ఎన్ఎల్‌లో డెప్యుటేషన్ పద్ధతిలో కొనసాగుతున్న గ్రూపు-ఎ ఆఫీసర్ల వేతనాలు 1.1.2006 నుండి సవరించబడి లక్షల రూపాయలు అరియర్సుగా తీసుకొన్నారు. అలాగే అధికారుల వేతనాలు కూడా సవరించబడి గత నెలలో అరియర్సు తీసుకొన్నారు. కానీ సి&డి ఉద్యోగుల వేతనాలు మాత్రం సవరించ బడలేదు. అరియర్సు చెల్లించబడలేదు.

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గుర్తింపు పొందిన యూనియన్‌గా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఇంటిరిమ్ అడ్వాన్సుగా రూ. 50,000 నుండి రూ. 80,000 చెల్లించాలని డిమాండ్ చేసింది. ఇతర ప్రభుత్వరంగ సంస్థలలో ఇలా జరిగిన విషయాన్ని మేనేజ్‌మెంటు దృష్టికి తెచ్చింది. ఈ డిమాండ్‌ని పరిశీలించడానికి బదులుగా మేనేజ్‌మెంటు దురహంకారంగా వ్యవహరిస్తూ నాల్గు నెలల మూలవేతనాన్ని అడ్వాన్సుగా ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డెప్యుటేషన్‌లో ఉన్న ఐటిఎస్ ఆఫీసర్ల అరియర్సుతోనూ, అధికారులకు వచ్చిన అరియర్సుతోనూ పోలిస్తే ఇది మరీ తక్కువ మొత్తం. ఏకపక్షంగా ఉత్తర్వు ఇవ్వడం ఒప్పందాలను ఉల్లంఘించడమే.

ఇలా ఏకపక్ష ఉత్తర్వులు ఇవ్వడానికి నిరసనగా మరియు అతి తక్కువ మొత్తం అడ్వాన్సుగా ఇవ్వటాన్ని నిరసిస్తూ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలోని యునైటెడ్ ఫోరం మొత్తం ఉద్యోగులందరూ 4 మే 2009న ఒక గంట వాకౌట్ చేయాలని పిలుపు నిస్తోంది. ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించాలని పోటీ ప్రపంచంలో నిలబడటానికి ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమైన ప్రస్తుత పరిస్థితులలో పరిస్థితిని మరింతగా ముదిరేటట్లు చేయవద్దని మేనేజ్‌మెంటుకు విజ్ఞప్తి చేస్తోంది.

***4 మే 2009న ఒక గంట వాకౌట్‌లో విస్తృతంగా పాల్గొనండి!***

***మేనేజ్‌మెంట్ ఏకపక్ష / మొండివైఖరికి నిరసన తెలియజేయండి!***

**జె. సంపత్‌రావు**

సర్కిల్ కార్యదర్శి

**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**

**ఆంధ్రప్రదేశ్ సర్కిల్ బ్రాంచి**